# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - గంభీరావుపేట మండల కేంద్రంలోనీ షాది ఖానా లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

## - తహసిల్దార్ మారుతి రెడ్డి



గంభీరావుపేటసెప్టెంబర్ 18 (విజన్ ఆంధ్ర) : పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలోప్రజా ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో నీ షాది ఖానా లో నిర్వహించగా, ముఖ్య అతిథిలాగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ,, తహసిల్దార్ మారుతి రెడ్డి,

మండలానికి చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ . ప్రజా ప్రభుత్వం మండలంలో నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిందని తెలిపారు. మండలం మొత్తం కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు గుర్తింపు కార్డు మాత్రమే కాదని, పేదలకు గౌరవంతో పాటు ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలకు ఉపయోగపడే ముఖ్యమైన పత్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు.పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. సంపన్నులు తినే సన్నబియ్యాన్ని పేదలు కూడా తినాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.

రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రాష్ట్రవ్యాప్తంగా రూ.21,650 కోట్ల మేర ప్రయోజనం కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ ,బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్, నాయకులు బంగ్లా రాజు గౌడ్, మల్యాల రాజు వీర్, పోయిన ప్రభాకర్, గాంద్ల బాలలక్ష్మి, శ్రీజ, మోతి లత, రేణుక, వార్డు సభ్యులు అక్క పెల్లి లత ,టేకుమల్ల ప్రవీణ్, దేశెట్టి రాజశేఖర్, శ్రావణ్ యాదవ్, మల్లేశం, ఎల్లారెడ్డి, తాజా దిన్, తాహెర్, గౌరీ శంకర్, లక్కం నాంపల్లి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం షూలు పంపిణీ



మల్యాల, సెప్టెంబర్ 18 (విజన్ ఆంధ్ర): మల్యాల మండల పరిధిలోని ముత్యంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాంలు షూలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ?ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, విద్యార్థులందరూ చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, లక్ష్యంతో చదువుకొని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు ?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి,హెూహెూప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వార్డు సభ్యులు పంజాల రమేష్, పూదూరిహెూస్వామి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తదానం.. మానవత్వం చాటుకున్న జైలర్, అవోప అధ్యక్షుడు



జగిత్యాల డివిజన్ ఇంచార్జి సెప్టెంబర్ 18(విజన్ ఆంధ్ర ): ఆపదలో ఉన్న వ్యక్తికి అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఇద్దరు వ్యక్తులు మానవత్వాన్ని చాటుకున్నారు.బుగ్గారం మండలానికి చెందిన మల్లేశం అనే వ్యక్తికి ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో ఆయన కుటుంబ సభ్యులు వివిధ వాట్సాప్ గ్రూపుల్లో రక్తదాతల కోసం సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న జైలర్ ఎస్. మొగులేష్, జగిత్యాల పట్టణ అవోప అధ్యక్షుడు కే. సంతోష్ వెంటనే స్పందించి భారతి బ్లడ్ బ్యాంకుకు చేరుకుని రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తం అందించడంతో మల్లేశం కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచి రక్తదానం చేసిన ఎస్. మొగులేష్, కే. సంతోష్‌లను పలువురు అభినందించారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటమే కాకుండా, మానవత్వాన్ని చాటుకోవచ్చని వారు పేర్కొన్నారు

# పేరుకే పుణ్యక్షేత్రం రోడ్లు మాత్రం గుంతల మయం: సిపిఎం

## - నూతన రోడ్లు నిర్మించాలి

## - తాత్కాలిక మరమ్మత్తులు సరికాదు

## - జిల్లా సిపిఎం పార్టీ డిమాండ్



బోయినపల్లి సెప్టెంబర్ 18 (విజన్ ఆంధ్ర): రాజన్న సిరిసిల్ల జిల్లా, సిపిఎం రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు గురిజాల శ్రీధర్ జిల్లా లోని మండలాలను క్షేత్రస్థాయిలో తిరిగి రోడ్ల ను పరిశీలించి ఆయన మాట్లాడుతూ.. వేములవాడ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దేవాలయం ఉన్న పట్టణ ప్రాంతంలో తిప్పాపూర్ బస్టాండ్ సమీపంలో, అలాగే బ్రిడ్జిని ఆనుకొని ఉన్న రెండు బైపాస్ రోడ్ల,సమీపాన పూర్తిగా దెబ్బతిని ప్రజలకు, ప్రయాణికులకు దుమ్ము ,దులితో ఇబ్బందులకు గురవుతున్న కూడా ఇక్కడున్న మున్సిపల్ పాలకవర్గం, రోడ్ల భవనాల శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా మీద మీద మరమ్మత్తులు చేపట్టి చేతులు దులుపుకుంటున్న సందర్భంలో మరియు ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన గౌరవనీయులు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు వెన్నెల వాడగా మారుస్తామని, రోడ్లను సుందరీ కరణ చేస్తామని, విరజిల్లుతున్న వేములవాడకు వందల కోట్లు అభివృద్ధిలో భాగంగా తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్న అని, చెప్పున్నా సందర్భంలో మరియు రోడ్ల పరిస్థితి ఇంత అధ్వానంగా ఉండడం జిల్లా సిపిఎం పార్టీ పక్షాన పూర్తిగా తప్పుగా పరిగణిస్తుందని, దేవాలయానికి, మరియు మున్సిపాలిటీకి ఇంత ఆదాయం వస్తున్న కూడా నూతన రోడ్లను నిర్మాణాలు చేపట్టడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. అని మండిపడ్డారు. కావున ఇప్పటికైనా స్పందించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా నూతన రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, అలాగే చౌరస్తా వేదికల వద్ద స్పీడ్ బ్రేకర్లు, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సందర్భనలో భాగంగా, గౌరవనీయులు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారిని జిల్లా సిపిఎం పార్టీ కమిటీ పక్షాన,డిమాండ్ చేయడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమాటి ఎల్లారెడ్డి, జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు మల్లారపు ప్రశాంత్, గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, నాయకులు మామిండ్ల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

## - సెప్టెంబర్ 19 న సర్వసభ్య సమావేశం...

## - ఎంపీడీవో అనిల్ రెడ్డి



ఓదెల సెప్టెంబర్ 18,(విజన్ ఆంధ్ర) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో సెప్టెంబర్ 19వ తేదీ శనివారం మండల ప్రత్యేక అధికారి మల్లేష్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారి వి మల్లేష్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19 శనివారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులు,ఆహ్వానితులు హాజరుకావాలని కోరారు.

# ఆది శ్రీనివాస్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

ముస్తాబాద్, సెప్టెంబర్ 18 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ చక్రధర్ రెడ్డి ఆది శ్రీనివాస్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించాలని ఆకాంక్షించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి మరింత సేవలందించాలని కోరుకుంటూ ఆది శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు అందజేశారు.



# పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామంలో అన్న ప్రసాద కార్యక్రమం...

**- వినాయక మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ దంపతులు పిట్టల సరిత రవికుమార్**

ఓదెల సెప్టెంబర్ 18,(విజన్ ఆంధ్ర) :పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో శుక్రవారం సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాదగిరి స్వామి,బండి రాజ్ కుమార్,తూడి సతీష్, రాయల ప్రశాంత్,దావల్ల ప్రవీణ్,అనవేనా సంతోష్,జుజ్జుర్ అనిల్,లింగయ్య,కొమురయ్య, రాజు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# పోషణ మాసం కార్యక్రమం..



కొడిమ్యాల, సెప్టెంబర్ 18 ( విజన్ ఆంధ్ర ) : పోషకాహారంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కొడిమ్యాల మండలం అప్పారావుపేట గ్రామంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

మల్యాల ఐసీడిస్ సూపర్ వైజర్ సుధారాణి అధికారి, అంగన్వాడీ టీచర్ పద్మ గ్రామ ఉపసర్పంచ్ రేకులపల్లి తిరుపతి రెడ్డి, వార్డు సభ్యురాలు సిరిమల్ల రేణుక,ఏన్ మ్ జమున అంగన్వాడీ పిల్లలు, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని, ప్రతి కుటుంబం పిల్లల ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు.

# గ్రామ సభ ప్రాధాన్యత, స్వపరిపాలన పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

మేడిపల్లి / భీమారం సెప్టెంబర్ 18 ( విజన్ ఆంధ్ర ) :కట్లకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఏ.వైకుంఠం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ సభ ప్రాధాన్యత, స్థానిక స్వపరిపాలన విధానం, ప్రజల భాగస్వామ్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థుల పాత్రలను పోషిస్తూ గ్రామాభివృద్ధికి సంబంధించిన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, పర్యావరణ పరిరక్షణ తదితర స్థానిక సమస్యలపై చర్చించి, పరిష్కార మార్గాలను సూచించడం, గ్రామ సభ నిర్వహణ ప్రక్రియ ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, చర్చా నైపుణ్యం, నిర్ణయాత్మక సామర్థ్యం, సామాజిక బాధ్యతపై



అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.హనుమాన్ సాగర్, ఉపాధ్యాయులు వై.శ్రీధర్, పి.రమాదేవి, ఏ.గోపికృష్ణ, ఎస్.సంతోష్, సాజిద్ రెహాన లు అభినందించడం జరిగింది.

# ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలి

**-విప్ ఆది శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు**

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

గంభీరావుపేట సెప్టెంబర్ 18 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ విప్ వేములవాడ ఎం ఎల్ ఏ ఆది శ్రీనివాస్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, శుక్రవారం హైదరాబాద్ లో ఆది శ్రీనివాస్ ను పుట్టినరోజు సందర్భంగా కలిసి స్వీట్స్ తినిపించి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆది శ్రీనివాస్ మొక్కవోని ధైర్యం తో కష్టపడి ఎంపీపీ,జెడ్పీటీసీ ,వేములవాడ టెంపుల్ చైర్మెన్ గా పనిచేసి ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ విప్ స్థాయికి ఎదిగారని అన్నారు, అసెంబ్లీ ఎన్నికల్లో దొరలను మట్టి కరిపించిన ఘనత ఆది శ్రీనివాస్ కే దక్కుతుందన్నారు,ఓ వైపు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ మరోవైపు బీసీ ల సమస్యల పై స్పందిస్తూ పరిష్కారంకు కృషి చేస్తున్న ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పర్శ హన్మాండ్లు తెలిపారు.ఆది శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తి గా కోరుకుంటున్నానని పర్శ హన్మాండ్లు తెలిపారు.




# హరిపురం గ్రామంలో కుంకుమ పూజ, అన్నప్రసాద కార్యక్రమం....

**- గుండేటి రజిత--ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ,అన్నప్రసాదం**





ఓదెల సెప్టెంబర్ 18,(విజన్ ఆంధ్ర): పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామంలో శుక్రవారం గుండేటి రజిత--ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.వినాయక స్వామి మండపం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొన్నారు.గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,గ్రామానికి శాంతి,సౌభాగ్యం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కుంకుమ పూజ అనంతరం భక్తులు,గ్రామ ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుండేటి రజిత--ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ.... ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత,సోదరభావాన్ని పెంపొందిస్తాయన్నారు.గ్రామ ప్రజలందరూ కలిసిమెలిసి పండుగలు,పూజా కార్యక్రమాలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు, యువత,భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో 1000 మందికి భారీ అన్నదాన కార్యక్రమం

వేములవాడ సెప్టెంబర్ 18 (విజన్ ఆంధ్ర) : వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు, తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 1,000 మంది భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరై భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ. బొజ్జ గణపయ్య దివ్య కృపాకటాక్షాలతో, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. రాజన్న దయతో, కాంగ్రెస్



పార్టీ అధిష్టానం ఆది శ్రీనివాస్‌కు త్వరలోనే మంత్రి పదవిని కట్టబెట్టాలని ఆకాంక్షించారు. ఆయనకు మంత్రి పదవి లభిస్తే వేములవాడ ప్రాంతం అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అంతకుముందు పట్టణ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

**వినాయక మండపంలో ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి లభించాలని ఆకాంక్ష**

అన్నదానం అత్యంత పవిత్రమైన కార్యమని, ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన పార్టీ శ్రేణులకు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూము మధు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పులి రాంబాబు గౌడ్, చిలక రమేష్, ఇప్పపూల అజయ్, ముంజ ఉమేందర్, మస్తాన్, మూడపల్లి నాగరాజు, మర్రిపల్లి రాజు, మైలారం రాము, అరుణ్ తేజ చారి, పట్టణ ఆర్యవైశ్య సంఘం నేతలు, బస్సా దశరథం, బస్సా శ్రీనివాస్, వేణు పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎర్ర శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



జన్మదినోత్సవం సందర్భంగా తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుంటున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## ఘనంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



గంభీరావుపేట సెప్టెంబర్ 18 (విజన్ ఆంధ్ర) : వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదేశ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్తూపం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ సీత రామచంద్రస్వామిని కోరుకుంటున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గాండ్ల బాలలక్ష్మి, శ్రీజ, మోతి లత, కోమటి భాగ్య, రేణుక, మల్యాల రాజ్వీర్, బంగ్లా రాజు గౌడ్ గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, దేశెట్టి రాజశేఖర్, తాహెర్, టేకుమల్ల ప్రవీణ్, తాజోద్దీన్, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వామివారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. ఘనంగా జన్మదిన వేడుకలు

### భీమేశ్వరుడికి, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు.. అగ్రహారంలో కేక్ కట్





వేములవాడ, సెప్టెంబర్ 18 (విజన్ ఆంధ్ర బ్యూరో): తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన జన్మదిన సందర్భంగా వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, అర్బన్ మండలం అగ్రహారంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భీమేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న ఆది శ్రీనివాస్‌కు అర్చకులు, వేద పండితులు స్వస్తివచనాలతో స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదంతో పాటు పూలమొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ ఉద్యోగ సంఘం ప్రతినిధులు శాలువాతో సత్కరించారు.

అనంతరం అగ్రహారంలోని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాల్లో అర్చకులు, వేద పండితులు, దేవస్థాన ఉద్యోగులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు..

### ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



బోయినిపల్లి సెప్టెంబర్ 18 (విజన్ ఆంధ్ర) :ఈరోజు బోయిని పల్లి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ ల జే ఏ సి రాష్ట్ర నాయకులు అక్కెన పెల్లి కరుణాకర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీని గాడ్సే కాల్చిన విధంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను కూడా కాల్చేవాడినంటూ హమారా ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర వివాదానికి దారితీశాయి. ఆ వ్యాఖ్యలపై కేసు నమోదు చేసి పోలీసులు అరెస్టు చేశారు అని తెలిపారు.

అంబేద్కర్ పట్ల గౌరవాన్ని కేవలం మాటల్లో కాకుండా కార్యాచరణలో చూపించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. కె సి ఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం, దళితులకు న్యాయం చేసిందని అన్నారు.

1) తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టడం.

2) 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడం.

3) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ద్వారా, పేద విద్యార్థులకు ఉన్నత విద్యకు అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. ఈ పనులే బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని తెలపడానికి నిదర్శనం అని అన్నారు. అందుకు ఇవే ఉదాహరణలు. అంబేద్కర్‌పై ఇలాంటి తీవ్రమైన వ్యాఖ్యలు వచ్చినప్పుడు ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎందుకు వెంటనే స్పష్టమైన చర్యలు తీసుకోలేదన్న ప్రశ్న ప్రజల్లో రావడం సహజం అని తెలిపారు. అంబేద్కర్‌ను గౌరవించడం అంటే మాటల్లో జైభీమ్ అనడం కాదు,ఆయన రాజ్యాంగ విలువలను, సమానత్వ భావనను కాపాడటమే. అదే పాలకుల చిత్తశుద్ధికి అసలైన కొలమానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషణలో తండ్రులు, పురుషుల భాగస్వామ్యం కీలకం

### – జగిత్యాల అర్బన్-2 సెక్టార్‌లో జాతీయ పోషణ మాసం కార్యక్రమం

జగిత్యాల డివిజన్ ఇంచార్జి సెప్టెంబర్ 18(విజన్ ఆంధ్ర ): చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల, గర్భిణులు, బాలింతల పోషకాహారంపై కుటుంబంలోని తండ్రులు, పురుష సభ్యులకు అవగాహన కల్పించేందుకు జాతీయ పోషణ మాసంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం (సెప్టెంబర్ 18) ఐసీడీఎస్ జగిత్యాల అర్బన్-2 ప్రాజెక్టు పరిధిలోని 33వ వార్డులో కౌన్సిలర్ పంబాల సుజాత రాము అధ్యక్షతన, సీడీపీఓ జయప్రద ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సీడీపీఓ జయప్రద మాట్లాడుతూ.. శిశువు మెదడు అభివృద్ధిలో మొదటి 1,000 రోజులు అత్యంత కీలకమని, గర్భిణులు, బాలింతలు, రెండేళ్లలోపు పిల్లల పోషణపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రం, ఆశా కార్యకర్తల వద్ద నమోదు చేసుకొని, కేంద్రంలో అందించే సంపూర్ణ భోజనం, పాలు, గుడ్లు వంటి పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వైద్యుల సూచన మేరకు టీకాలు వేయించుకోవడంతో పాటు ఆకుకూరలు, కూరగాయలు, పప్పుదినుసులు, చిరుధాన్యాలు, కాలానుగుణ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి నెలా అంగన్‌వాడీ కేంద్రంలో బరువు, ఎత్తు పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం పొందాలని వివరించారు.బాలింతలు ప్రసవం అనంతరం మొదటి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలే అందించాలని, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించాలని సూచించారు. ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించి, రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించాలని తెలిపారు. రెండేళ్లలోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బాలామృతం, గుడ్లు వంటి పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఇళ్లను సందర్శించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

కౌన్సిలర్ పంబాల సుజాత రాము మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను ప్రతిరోజూ కేంద్రాలకు పంపించాలని కోరారు. పిల్లల బరువు, ఎత్తును క్రమం తప్పకుండా పరీక్షించాలని సూచించారు. కిశోర బాలికలకు విద్య ప్రాముఖ్యత, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాల్యవివాహాల నివారణ, సఖి సేవలు, 181 హెల్ప్‌లైన్, షీ టీమ్స్‌పై తల్లులు, పురుష సభ్యులకు అవగాహన కల్పించారు.పోషణ మాసం సందర్భంగా కార్యక్రమంలో అన్నప్రాసన, శ్రీమంతం, అక్షరాభ్యాసం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీడీపీఓ జయప్రద, కౌన్సిలర్ పంబాల సుజాత రాము, సూపర్‌వైజర్లు మమత, స్వరూపరాణి, వార్డు ఆఫీసర్, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పూజిత, శారద, గౌతమి, హేమ, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, హారిక, గర్భిణులు, బాలింతలు, తండ్రులు, పురుష సభ్యులు, ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.